తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
22 జూలై 2025
పేజీలు : 10
Follow :

# ముగ్గురి ప్రతీకారమే అనిల్ మర్డర్





మిస్టరీ వీడిన మరెల్లి

అనిల్ హత్య కేసు

మెయిన్‌లో..

కుట్రలో ఏడుగురు నిందితులు..

ఐదుగురు అరెస్ట్

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

# 31న టీయూసీఐ ఛలో కలెక్టరేట్

**జయప్రదం చేయండి : టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. హన్మేశ్**




**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి)**
కార్మిక వర్గానికి కనీస వేతనం ఇరవై ఆరు వేలకు పెంచాలని, పని గంటల పెంపు జీవో 282ను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 31న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా టీయూసీఐ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరెట్‌లను విజయవంతం చేయాలనీ టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. హన్మేశ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయూసీఐ) నారాయణ పేట్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్ అధ్యక్షతన స్థానిక భగత్ సింగ్ భవన్‌లో జరిగింది.

ఈ సమావేశానికి హాజరై మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా పెట్టుబడి దారులకు అను కూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చింది. అందులో భాగంగానే కార్మికులుకు పని గంటల పెంపు జీవో 282ను తెచ్చింది. కార్మిక సంఘం నిర్మాణం చేసుకునే హక్కును నిర్వీర్యం చేసింది. పీఫ్, ఈఎస్ఐలో కోత విధించడం ఇలా అనేకరకాలైన నష్టాలను తెచ్చింది అన్నారు. కార్మికులు రేపటికి బ్రతికి ఉండి పనిచేయాలి కాబట్టి రేపటికి బ్రతకడం కోసం మాత్రమే ఈ అతి తక్కువ వేతనం ఇస్తున్నది. అంతే కానీ కార్మికులకు వారి కుటుంబాలకు మంచి విద్యా కావాలి, మంచి వైద్యం కావాలి మంచి పౌష్టికమైన ఆహారం కావాలి అనే ఉద్దేశం ప్రభుత్వాలకు కానీ యజమానులకు కానీ లేదన్నారు. ఇది కార్మికులు అర్థం చేసుకోని వారి హక్కులకై కొట్లాడాలి అన్నారు. ఈ నెల 31న టీయూసీఐ ఆధ్వర్యంలో జరిగే ఛలో కలెక్టర్ కార్యక్రమంలో పెద్దఎత్తున కదిలి రావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బోయిన్ పల్లి రాము, ఉపాధ్యక్షులు కె. కాశీనాథ్, బి.నర్సింహా, సహాయ కార్యదర్శి సుశాంత్ జిల్లా నాయకులు పద్మమ్మ, వెంక టయ్య, కెంచి నారాయణ, సలీమ్, సాబీర్, రఫియా బేగం, తదితరులు పాల్గొన్నారు.




## సమస్యలను ఎదుర్కొనే విధంగా

# పక్కా ప్రణాళికలు

**ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి**



**గద్వాల నడిగడ్డ,జులై 21 (జనం సాక్షి)**
వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి సహచర మంత్రులతో కలిసి వర్షాలు, సీజనల్ వ్యాధులు,వానాకాలం పంటల సాగు,రేషన్ కార్డుల పంపిణీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనే విధంగా మిగతా6లో

# పెండింగ్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

## డీఎస్పీ నల్లపు లింగయ్య




**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుదారుల పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. సోమవారం డీఎస్పీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అందులో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 05 మంది ఫిర్యాదులను డీఎస్పీ నల్లపు లింగయ్య పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడి వెంటనే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని తగిన సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందిన వెంటనే ఎఫైర్ నమోదు చేయాలని తదుపరి కేసు విచారించి పరిష్కరించాలని తెలిపారు. భూ తగదాలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే తప్పకుండా రసీదు, ఎఫైర్ కాఫీ ఇవ్వాలని పోలీసు అధికారులకు తెలిపారు. జిల్లా పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా భద్రత కల్పించాలని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

## - బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మహేష్



**కొమురవెల్లి జూలై 21 (జనం సాక్షి)** : జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషితో కొమురవెల్లి మండలం పోసాన్ పల్లి గ్రామానికి చెందిన గౌటె కిష్టయ్యకి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.12000 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ అందజేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కును సంబంధిత బ్యాంకు ఖాతాలో జమ చేసుకోవాలని బాధితుడికి సూచించారు. ఈ సందర్భంగా బాధితుడి కుటుంబానికి అండగా ఉండి సహాయ సహకారాలు అందించిన జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ సీనియర్ నాయకుడు గౌటె రవి పాల్గొన్నారు.

# మాదాసి కురువ తాలూకా కమిటీ అధ్యక్షుడిగా అంజప్ప



**మక్తల్, జూలై 21 (జనంసాక్షి)**
మాదాసి కురువ తాలూకా కమిటీ అధ్యక్షుడిగా ఓబ్లాపూర్ అంజప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మక్తల్ పట్టణంలోని సంతబజార్ వద్ద ఉన్న బీరప్ప ఆలయం వద్ద తాలూకా కమిటీని ఎన్నుకున్నారు. నాయకులు దేవరి మల్లప్ప, తంగిడి నాగరాజ్, ఎల్లాలింగ, ఇతర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాలూకా కమిటీ ఉపాధ్యక్షులుగా జి.నర్సిములు, గోవర్దన్, రాజు (కున్సి), కార్యదర్శిగా వీరేశ్ (మక్తల్), ఉప కార్యదర్శిగా అమ్మపల్లి నర్సిములు, కోశాధికారిగా నందిమల్ల ఆంజనేయులు, కమిటీ సభ్యులుగా చేగుంట సిద్దు, కొల్లూరు నింగప్ప, కొత్తపల్లి శంకరప్ప ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ కార్యవర్గంను శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాదాసి కురువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక



**మక్తల్, జూలై 21 (జనంసాక్షి)**
మక్తల్ నియోజకవర్గ బీఎస్పీ నూతన కమిటీని ఎంపిక చేసినట్లు పార్టీ జిల్లా అధ్యక్షులు బొడిగెలి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మక్తల్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు, పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో నూతన కమిటీని ప్రకటించారు. మక్తల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా కేవీ నరసింహ ముదిరాజ్, ఉపాధ్యక్షునిగా పరుశురాం, ప్రధాన కార్యదర్శిగా మల్ రెడ్డి, కార్యదర్శిగా బస్వరాజ్, కోశాధికారిగా మల్లికార్జున్‌లను ఎంపిక చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు బహుజన వర్గాలను ఏకం చేసి బహుజనులకు రాజ్యాధికారం కోసం పని చేయాలని నూతన కమిటీకి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర ఈసీ మెంబర్ జుట్ల నరేందర్, జిల్లా కార్యదర్శి బండారి చంద్ర శేఖర్, అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య, బీఎస్పీ నాయకులు అజయ్ కుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

## లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా సత్యాంజనేయులు




**మక్తల్, జూలై 21 (జనంసాక్షి)**
లయన్స్ క్లబ్ మక్తల్ బీమా నూతన అధ్యక్షుడిగా సత్యాంజనేయులు ప్రమాణ స్వీకారం చేశారు. మక్తల్ పట్టణంలోని పట్టం రవి కన్వెన్షన్ హాల్లో 2025-26 సంవత్సరానికి గానూ జరిగిన 23వ లయన్స్ క్లబ్ మఖ్తల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకల్లో భాగంగా అధ్యక్షుడిగా సత్యాంజనేయులు, సెక్రటరీగా అంజన్ ప్రసాద్, కోశాధికారిగా ఆడం సత్యనారాయణ ప్రమాణం చేశారు. కార్యక్రమానికి ఇన్స్టాలేషన్ ఆఫీసర్‌గా హరినారాయణ బట్టడ్, క్లబ్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ నటరాజ్, క్యాలెండర్ ఈవెంట్స్ చైర్మన్ నాగరాజ్, జోన్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ గవినోళ్ల గోపాల్ రెడ్డి, కోచర్ పర్సన్ కాకులారం అశోక్, డిస్టిక్ కోనేటర్ ఆత్మారావు ఎట్ కె, పాస్ట్ జడ్జీలు కొండయ్య, ఆశి రెడ్డి, డాక్టర్ శ్రీరామ్, కడుమూరు శ్రీనివాస్, ఎ.రవి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత మెల్విన్ జోన్స్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు చేసిన భరతనాట్య నృత్యప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. గతేడాది లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల గురించి పాస్ట్ ప్రెసిడెంట్ డివి చారి వివరించారు. అనంతరం నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ సందర్భంగా స్థానిక వైద్యులకు డాక్టర్స్ డే సందర్భంగా శాలువా కప్పి జ్ఞాపికలు అందజేశారు. ఇక వర్షాల కారణంగా మట్టిళ్లలో ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు వర్షాలకు తడవకుండా పాలిథిన్ కవర్లను పంపిణీ చేశారు. అంతకుముందు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సుమారు 600 నోటుబుక్కులను పంపిణీ చేశారు. నూతన లయన్స్ క్లబ్ సభ్యులుగా వాకిటి రమేష్, డాక్టర్ మణికంఠ గౌడ్, డాక్టర్ రాజేష్ గౌడ్ ప్రమాణం చేశారు. నూతన కమిటీతోపాటు జాయింట్ సెక్రటరీగా మామిళ్ళ పృథ్వీరాజ్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్‌గా టి.నాగరాజు, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ గా కావలి తాయప్ప, థర్డ్ వైస్ ప్రెసిడెంట్‌గా జయశ్రీ టీచర్, మెంబర్ షిప్ కమిటీ చైర్ పర్సన్‌గా కోళ్ల వెంకటేష్, మెంబర్ షిప్ కమిటీ ఉమెన్ చైర్ పర్సన్‌గా అరుణ టీచర్, క్లబ్ మార్కెటింగ్ చైర్ పర్సన్‌గా రవికుమార్ గౌడ్, అడ్మినిస్ట్రేటర్‌గా వీరేశం, కోఆర్డినేటర్‌గా గవినోళ్ల జయపాల్ రెడ్డి, సర్వీస్ చైర్పర్సన్‌గా వాదిరాజ్, సేఫ్టీ ఆఫీసర్‌గా పాపిరెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా కట్ట వెంకటేష్, వీఆర్వో గా చంద్రశేఖర్, టెయిల్ ట్విస్టర్‌గా అరవింద్, లయన్ టేమర్‌గా సాయి జ్యోతి వెంకటయ్య ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ పెద్దలు మాట్లాడుతూ మెల్విన్ జోన్స్ సారథ్యంలో లయన్స్ క్లబ్ ఏర్పాటై ప్రస్తుతం 200 పైగా దేశాలకు విస్తరించి, లక్షలాదిమంది సభ్యులు ఉన్న అతిపెద్ద సేవా సంస్థ లయన్స్ క్లబ్ అని కొనియాడారు. మానవసేవయే మాధవసేవ అని, సేవ చేయడంలో ఉన్న గొప్పదనం అనుభవిస్తే గాని తెలియదని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత వరకు ఇతరులకు సేవ చేస్తూ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఫాస్ట్ ప్రెసిడెంట్, వై.వీరేశం,కర్ని స్వామి, బి. అంబాదాస్ రావు, రాజశేఖర్ రెడ్డి అంజి రెడ్డి, శరణప్ప, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# టీయుడబ్ల్యూజే జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

## రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్



**వనపర్తి బ్యూరో జులై 21 జనంసాక్షి**
టీయుడబ్ల్యూజే (ఐజేయు) తృతీయ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూనియన్ స్టేట్ సెక్రటరీ గుండ్రాతి మధు గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం పెబ్బేరు ప్రెస్ క్లబ్లో నిర్వహించిన జిల్లా మహాసభల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న టీయుడబ్ల్యూజే యూనియన్ పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రతి సమస్యలపై గళమెత్తి రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి జర్నలిస్టులకు కావలసిన విద్య, వైద్యం, అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలపై మొదటి నుంచి కొట్లాడి ఇప్పించిన ఏకైక యూనియన్ టీయూడబ్ల్యూజే అని చెప్పారు. తృతీయ జిల్లా సభలకు ముఖ్య అతిథులుగా మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్, ఐజేయు స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవులపల్లి అమర్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామ్నారాయణ, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్ చైర్మన్ శివసేనా రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి వస్తున్నారని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా వారిని కోరనున్నట్లు తెలిపారు. కమిటీలో ఉండేవారే లీడర్లు కాదని, సభకు వచ్చే ఒక్క జర్నలిస్టు లీడరేనని అన్నారు. జిల్లా మహాసభలకు అన్ని మండలాల నుంచి యునియన్ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై జర్నలిస్టుల ఐక్యతను చాటుతూ జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఇటీవలే న్యాయవాద పట్టా అందుకున్న సీనియర్ జర్నలిస్టు పొర్ణా రెడ్డిని పెబ్బేరు ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు వనపర్తి నుంచి వచ్చిన యూనియన్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ డి. మాధవరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్, జర్నలిస్టులు ఊషన్న, శ్రీనివాసరావు, రాజు, మణ్యం, నరసింహ రాజు, అరుణ్, ఎన్. శ్రీని వాస్, రవికాంత్, విజయ్ కుమార్, బాలరాజు, కిరణ్ కుమార్ గౌడ్, రాజేంద్రప్రసాద్, గోపాల కృష్ణ, ఎ. విజయ్, పరుశరాముడు, కెఎం. బాషా, అతీక్, మణ్నెం, రమేష్, నాగ రాములు, రాం బాబు, రామకృష్ణ, రంజిత్, తరుణ్, ప్రకాష్, గోపి, నాగ రాజు, మహేష్, శంకర్, మిద్దె రాములు, శ్రీ కాంత్, బద్రుద్దీన్, గోవిందు, రాజేష్, ఎం. రాములు, రాము, శివరాజు, తదితరులు పాల్గొన్నారు.



# కల్లు గీత కార్మిక సంఘాన్ని బద్నాం చేయడం సరికాదు

## కల్లు గీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్



**కొమురవెల్లి (జనం సాక్షి)**
మండల కేంద్రంలో వ్యక్తిగత గొడవలకు కల్లు గీత కార్మిక సంఘాన్ని బద్నాం చేయడం సరికాదని కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోనీ స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దుల్మిట్ట నాలుగు మండలాల అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం దొడ్ల విష్ణుమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బండకింది అరుణ్ కుమార్ గౌడ్ పాల్గొని ఆయన మాట్లాడారు. గత నెల జూన్ 9వ తేదీన కొమురవెల్లి మండల కేంద్రానికి చెందిన కల్లు గీత కార్మిక సంఘం కొమురవెల్లి మండల అధ్యక్షులు తాళ్లపల్లి బాల్ రాజు, అదే గ్రామానికి చెందిన దొమ్మాట రమేష్ అనే వ్యక్తి మధ్యన గొడవ అనేది వారి కుటుంబ వ్యవహారాలు మాట్లాడడం కోసం ఒక పెద్ద మనిషిగా పోయిన సంఘం మండల అధ్యక్షులు రాజు గౌడ్‌ని లక్ష్యంగా చేసుకొని మోకు దెబ్బ సంఘం జాతీయ కమిటీ నాయకుడిగా ఉన్న ముత్యం నరసింహులు అనే వ్యక్తి రమేశ్‌ను ప్రోత్సహించి రెచ్చగొడుతూ రమేశ్ కుటుంబ సభ్యులకు లేనిపోని విషయాలు చెప్పి మా సంఘం నాయకుని పైన అపోహాలు కల్పించి దాడి చేయించడం జరిగిందని అన్నారు. ఆ దాడిలో కెజికెస్ మండల అధ్యక్షుని రాజు గౌడ్ కొడుకుకు తాళ్ళపల్లి మనోహర్(వయస్సు 15 సంవత్సరాలు) చేయి విరిగడంతో సిద్దిపేటలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో కావాలనే కల్లుగీత కార్మిక సంఘం కొమురవెల్లి మండలంలో ఎదుగుదలను చూసి ఓర్వలేక బద్నాం చేసే కుట్రలో భాగంగానే మోకు దెబ్బ నాయకత్వం వ్యవరిస్తుంది. ఇది సరైన పద్ధతి కాదని వారు అన్నారు. ఈ సమావేశంలో కల్లు గీత కార్మిక సంఘం చేర్యాల మండల అధ్యక్ష కార్యదర్శులు ఆకుల కనకయ్య, అణగొని నర్సింలు మద్దూరు మండల అ్యక్ష, కార్యదర్శులు పోతుగంటి లింగం, బండి నర్సింలు కొమురవెల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు తాళ్ళపల్లి రాజు, ఘనబోయినా నర్సింలు దుల్మిట్ట మండల అధ్యక్ష, కార్యదర్శులు కొల సత్తయ్య,రావుల కమలాకర్ చేర్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు గుడాల గణేష్,పచ్చిమడ్ల రాములు, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ళపల్లి కనకయ్య, కొయ్యాడ బాలయ్య కొమురవెల్లి నాయకులు దొడ్ల విష్ణుమూర్తి, శివలింగు రమేశ్, కొయ్యడ నరేష్, బత్తిని శివయ్య, బత్తినీ నర్సింలు,ముత్యం పర్శురాములు, ముత్యం కర్ణకర్,దొమ్మట అంజయ్య,ముత్యం శేఖర్,ముత్యం స్వామి, దొడ్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని అఖండ జ్యోతిసప్తహభజన



**మల్దకల్ జూలై 21(జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అఖండ జ్యోతి సప్తహభజన కార్యక్రమం మూడో రోజు సోమవారం కొనసాగుతున్నది.వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రతి సంవత్సరం ఆషాడంలో చివరన ప్రారంభమై శ్రావణమాసంలో ఈ సప్తహ భజన కార్యక్రమం జరుగుతుంది.శ్రీ గిరీశాచల యోగీశ్వర భజన కళాకారుల సమితి అధ్యక్షుడు ప్రసాద్ చారి, ప్రముఖ హార్మోనిస్టు పచ్చర్ల రాఘవేంద్ర చారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. సంకాపురం తిమ్మప్ప, పర్దేపురంసోమన్న, వెంకటేశ్వర్లు, యు గోపాల్, వడ్డేపల్లి రాజు,ఓంకార్, రామాంజనేయులు, మల్దకల్ భజన మండలి, భక్తాదులు, భక్తి పాటలతో భజన జరుగుతుంది.



ఆలయ వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి, అరవింద రావు, చంద్రశేఖర రావు,అర్చకులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సప్తహ భజన భక్తాదులకు అరిగిద్ద గ్రామానికి చెందిన విద్యుత్ కాంట్రాక్టర్ రాముడు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**చేర్యాల జులై 21 (జనంసాక్షి) :** జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి సహకారంతో, వారి ఆదేశాల మేరకు చేర్యాల పట్టణంలో కొండాపూర్ గ్రామానికి చెందిన బిజెపి మండల అధ్యక్షుడు కోడం యాదగిరి కుమారుడు సిరాజుకు చెక్కును స్థానిక బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా నియోజకవర్గంలో ప్రజలందరినీ తన వాళ్లుగా భావించి విద్య, ఆరోగ్యపరంగా తన సొంత సంస్థల ద్వారా సొంత ఖర్చులతో సేవలందించడంతోపాటు సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ చెక్కులను పార్టీలకు అతీతంగా అందిస్తూ సేవలందిస్తున్నా రని అన్నారు. ఈ కార్యక్రమంలో దూల్మిట మండల అధ్యక్షుడు మంద యాదగిరి, చేర్యాల పట్టణ పార్టీ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు, యూత్ ఇన్చార్జి శివ గారి అంజయ్య, పట్టణ కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, కందుకూరి సిద్ధి లింగం గుప్తా, 4వ వార్డ్ అధ్యక్షుడు కాసెట్టి భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉమా సంగమేశ్వరుడికి సకృత రుద్రాభిషేకం



**శివ్వంపేట జూలై 21 జనంసాక్షి :** ఆషాడ మాసం చివరి సోమవారం ఏకాదశిని పురస్కరించుకొని శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్ల గ్రామ శివారులోని ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయానికి సోమవారం జంట నగరాలతోపాటు ఉమ్మడి జిల్లాలోని మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ఉమా సంగమేశ్వరుడిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు చండిక ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మొదటగా గణపతి, గౌరీ పూజ జరిపిన తర్వాత శివుడికి న్యాస పూర్వక సకృత రుద్రాభిషేకం వేద మంత్రోర్చరనాలతో పూజాది కత్రువు ను జరిపారు. అనంతరం వేద పండితులు పసుపు, కుంకుమ గంధం, భస్మం, పంచామృతాలతో పుష్పాలతో ఇత్యధికాలతో అభిషేకాలు జరిపి, పంచముఖ రుద్ర స్వరూపాన్ని అద్భుతంగా అలంకరించారు. ఆ తదుపరి మంగళహారతి, మంత్ర పుష్పం లను పాటించి, భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమం ఆలయ నిర్వాహకులు గోళీపల్లి కవిత హన్మంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సులోచన ధర్మారెడ్డి, నాయకులు మురళీ మనోహర్ రెడ్డి లతో పాటు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# మల్లన్నను దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్

**కొమురవెల్లి (జనం సాక్షి) :** కొమురవెల్లి మల్లికార్జున స్వామిని సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ కుటుంబ సభ్యులతో సోమవారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి వేద ఆశీర్వచనం ప్రసాదం, శేష వస్త్రం,స్వామివారి చిత్రపటాన్ని అందించారు. కార్యక్రమంలో ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, ఆలయ ప్రధాన అర్చకులు మహదేవునీ మల్లికార్జున్, ఆలయ పర్యవేక్షకులు శ్రీరాములు, ఎంపీడీవో శ్రీనివాస్ వర్మ, గ్రామపంచాయతీ సెక్రటరీ హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే ఛలో గన్ పార్కును విజయవంతం చేయండి


**- చేర్యాల టీయూఎఫ్ నాయకుల పిలుపు**



**చేర్యాల జులై 21 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు తమ హక్కుల కోసం మరోసారి పోరాటానికి సిద్ధమవుతున్నారని టీయూఎఫ్ చేర్యాల ప్రాంత నాయకులు అందె అశోక్, అంబటి అంజయ్య గౌడ్,ఎండీ జహురద్దీన్, బండోజు భాస్కర్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఉద్యమ నాయకులను కలిసి, తాము అధికారంలోకి వస్తే అన్ని రకాలుగా ఆదుకుంటామని మేనిఫెస్టోలో పొందుపరిచిందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ హామీలను విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు తమ ఆస్తులను అమ్ముకొని, ఎన్నో త్యాగాలు, రాస్తారోకోలు, ధర్నాలు, వంట వార్పు, మిలియన్ మార్చ్, రైల్ రోకో వంటి అనేక కార్యక్రమాల్లో పాల్గొని జైలు జీవితం కూడా గడిపారని వారు అన్నారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, అర్హులైన ప్రతి ఉద్యమకారునికి 250 గజాల స్థలం, 25 వేల రూపాయల పెన్షన్, ఉచిత రవాణా సౌకర్యం, సమగ్ర ఉచిత వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆరుట్ల బాల నర్సయ్య, మంచాల కొండయ్య, అంబటి నర్సయ్య, ఇన్నారెడ్డి, ఆడెపు వెంకయ్య, దూడం అంజయ్య, చంద్రయ్య, ఉపేందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**శివ్వంపేట జూలై 21 జనంసాక్షి:** శివ్వంపేట మండలం పాంబండ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 22న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 33/11 కేవి పరిధిలోని పోతులబోగూడ అలాగే ఇండస్ట్రియల్ విద్యుత్ సరఫరాను నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ టీజీఎస్పీడీసీఎల్ ఏడీఈ శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అంతరాయం కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సబ్ స్టేషన్ మరమ్మతులో భాగంగా సరఫరా నిలిపివేయబడుతుందని అందుకు ఈ సబ్ స్టేషన్ పరిధిలోని సమస్త విద్యుత్ వినియోగదారులు, రైతులు తమకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.







## భరతనాట్యంలో అద్భుత ప్రదర్శన కనబరిచిన దేదీప్య, గాయత్రి సహస్ర

**వీపనగండ్ల, జులై 22 (జనం సాక్షి )**

హైదరాబాదులోని రవీంద్రభారతిలో సోమవారం భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల జాతర సాంస్కృతిక కార్యక్రమంలో వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన దేదీప్య, గాయత్రి సహస్ర తదితర విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. జనసిస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యనభ్యసిస్తూ, స్టూడియో 5 డాన్స్ అకాడమీలో భరతనాట్యంలో శిక్షణ పొందుతూ అద్భుతమైన ప్రదర్శన ప్రదర్శించడం అభినందనీయమని ఒకప్పటి టాలీవుడ్ హీరోయిన్,బుల్లితెర సీరియల్ నటి రాగిణి, భారత్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకులు లలిత అన్నారు. ఈ సందర్భంగా స్టూడియో 5 నిర్వాహకులు చందు,చాందిని గురువులను అభినందించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు గురువులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని కులవృత్తిని కాపాడుకుందాం

**- జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి రవి నాయి**

**చారకొండ, జులై 21 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణుల సంఘం మండల నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. నాయి బ్రాహ్మణుల కులవృత్తిని ఎవరైనా చేసుకోవచ్చు అని హైకోర్టు ఇచ్చిన తీర్పు చాలా బాధాకరమని, నాయి బ్రాహ్మణుల కులవృత్తిని కాపాడుకుందాం అని, అందరూ కలిసికట్టుగా రావాలని నాయి బ్రాహ్మణుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి రవి నాయి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కనకదుర్గమ్మ ఆలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రవి నాయి మాట్లాడారు. రెండో ప్రపంచ యుద్ధం నాటి నుండి నేటి వరకు నాయి బ్రాహ్మణులు తమ కులవృత్తిని నమ్ముకుని తమ కుటుంబాలను పోషించు కుంటున్నామని అన్నారు. నాయి బ్రాహ్మణుల వృత్తిని ఎవరైనా చేసుకోవచ్చని హైకోర్టు తీర్పు ఇవ్వడం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడుతారని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. ప్రతి మనిషి పుట్టుక నుంచి మరణించే వరకు వారి అవసరాలకు నాయి బ్రాహ్మణులు అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణులను గుర్తించి ఒక జీవో విడుదల చేసి అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయి సంఘం నాయకులు శంకరయ్య, తిరుపతయ్య, వెంకటయ్య, సత్యనారాయణ, రాము, పెద్ద వెంకటేష్, ఆంజనేయులు, తిరుమలేష్, కృష్ణయ్య, చిన్న వెంకటేష్, రామకృష్ణ, రమేష్, అనిల్, నిరంజన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండండి

**బిజెపి జిల్లా స్థానిక ఎన్నికల కన్వీనర్ నల్లారెడ్డి**




**మల్దకల్ జూలై 21(జనంసాక్షి)**

మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షుడు బి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండల ఎన్నికల కార్యాశాల సోమవారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా స్థానిక ఎన్నికల కన్వీనర్ నల్లారెడ్డి మాట్లాడుతూ బీజేపీ జాతీయ ఉప అధ్యక్షురాలు, పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ సహకారంతో జిల్లా మెజారిటీ ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచ్ స్థానాలు గెలుపు తథ్యం అని గ్రామాలలో ప్రతి బడ్జెట్ నేరుగా గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వ నిధులే అందులో రైతు వేదికలు, పల్లె ప్రకృతివనం, వైకుంఠదామలు, టాయిలెట్స్, ఎరుపుసబ్సిడీ, విశ్వకర్మ,ముద్రలోన్స్, సిసి రోడ్లు వీధి బలుపులు అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులకు గర్భిణీలకు పౌష్టికాహారం ఆర్థికంగా దినదినాభివృద్ధి జరుగుతూ అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా 4 వస్థానానికి ఆర్థికంగా చాలా స్ట్రాంగ్‌గా రోజు రోజుకి అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాబోయే స్థానిక ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచు, వార్డ్ మెంబర్లనుమన భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి మన గ్రామాలను సుభిక్షంగా దినదినాభివృద్ధి పరంగా మన గ్రామాలను అభివృద్ధి వైపు నడిపించుకుందామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల మండల ఇన్చార్జి జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ నెంబర్ ఏవి రెడ్డప్ప, మాజీ సర్పంచ్ దామ నాగరాజు, వెంకటేష్, వాసురెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి,రాజశేఖర్,రఘు,కిషోర్ ఈరన్న గౌడ్,గోకారి నర్సింహులు,శివప్రసాద్ విజయ్ గౌడ్,నాగరాజు నీల్లిపల్లి దేవాదాసు, తిమ్మప్ప, మద్దెలబండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మూడు జిల్లాలకు ప్రత్యేక నిధులు మంజూరు పట్ల హర్షం

**మక్తల్ మండల బిజెపి కన్వీనర్ ఖానాపూర్ సురేష్ కుమార్**



**మక్తల్, జూలై 21 (జనంసాక్షి)**

మూడోసారి దేశంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని ప్రధాన ఆలోచనతో 2021- 22వ సంవత్సరంలో నిర్వహించిన దేశవ్యాప్త సర్వే ఆధారంగా దేశంలోని 12 రాష్ట్రాలను ఎంపిక చేశారు. అందులో తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాగా ఉన్న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మహబూబ్నగర్, నారాయణపేట, నాగర్ కర్నూల్‌ను ఎంపిక చేయడం చాలా సంతోషకర మని తెలిపారు. వీటికి కరువు నివారణ నిమిత్తం 15వ ఆర్థిక సంఘం సూచన మేరకు జాతీయ నిర్వహణ విపత్తు నిధి కేంద్రం 100 కోట్లను కేటాయించడం శుభ పరిణామం ఏవైతే జిల్లాలో ఎంపిక చేయబడ్డాయో ఆ జిల్లాల్లో వ్యవసాయ ఉత్పత్తి బలోపేతం చేయడానికి పర్యావరణ మద్దతుగా అదేవిధంగా గ్రామీణ రైతు కుటుంబాల ఆదాయ భద్రతకు కేటాయించాలని నిర్ణయించడం జరిగిందని మండల బిజెపి కన్వీనర్ ఖానాపూర్ సురేష్ కుమార్ తెలిపారు.

## కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా సంతోషం

**యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్**

**కృష్ణ, జులై 21 (జనం సాక్షి) :**

సిఎం.రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పాలనపై ప్రజలందరూ సంతోషంగా ఉన్నారనీ కాంగ్రెస్ పార్టీ, కృష్ణ మండల యువజన అధ్యక్షుడు షేక్ సర్ఫరాజు అన్నారు. కృష్ణ మండలం కేంద్రంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ చేసిన పాపాలను కడుగుతూ ప్రజలకు ఆమోద యోగ్యమైన ప్రజా పాలనను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పథకాలైన సన్న బియ్యం, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల, మంజూరుతో ప్రజలు ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజ లకు ఇచ్చిన హామీలను ఏడాదిన్నర కాలంలోనే పూర్తి చేసిందని అన్నారు.స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మళ్ళీ నీరాజనం పలుకుతారని ధీమా వ్యక్తం చేశారు.

# గుండెపోటుతో ప్రధానోపాధ్యాయుడు మృతి

**నారాయణఖేడ్, జూలై 21 (జనం సాక్షి)**



నారాయణఖేడ్ మండలంలోని సంజీవన్ రావు పేట స్వంత గ్రామంలోనే విద్యార్థులకు పాఠాలు చెబుతున్న సమయంలో చాతి నొప్పితో నే బయ టకు వచ్చిన ప్రధానోపాధ్యాయుడు జి.భూమయ్య (59) కొద్ది నిమిషాలకే గుండెపోటు రావడం జరిగింది. ఇప్పటివరకు పాఠాలు చెప్పిన ఉపాధ్యా యుడు ఇంతలోనే ఇలాంటి వార్త వినవలసి వస్తుందంటూ తోటి ఉపాధ్యాయులు కన్నీటి పర్యంతమయ్యారు. పాఠశాలలోని విద్యార్థులు సైతం ఉపాధ్యాయుడిని మరణ వార్త విని తల్లడిల్లి పోయారు. వివరాల్లో వెళితే. నారాయణఖేడ్ మండలం సంజీవన్ రావుపేట ప్రాథమిక పాఠశాలలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం గా విధులు నిర్వహిస్తున్నారు. నాల్గవ తరగతి విద్యార్థులకు విద్య బోధన చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు భూమయ్య ఛాతిలో నొప్పిగా ఉందంటూ తోటి ఉ పాధ్యాయులకు, కుటుంబ సభ్యులకు తెలియ జేయడం జరిగింది. వెంటనే నారాయణఖేడ్ ఆసుపత్రి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ప్రధానోపాధ్యాయునికి భార్య జాన బాయి, ఒక కుమారుడు జి.రాజేందర్, కూతుర్లు బుజ్జమ్మ,భారతి, కీర్తన ఉన్నారు. అంత్యక్రియలు సోమవారం సాయంత్రం నిర్వహించారు.

**25 సంవత్సరాలుగా విద్యార్థులకు విద్య బోధన**

తన సొంత గ్రామం సంజీవన్ రావుపేటలోనే ప్రభుత్వ పాఠశాలలోని విద్య బోధన అందిస్తున్న ప్రధానో పాధ్యాయుడు అదే సమయంలో గుండెపోటుతో మరణించడంతో మండలంలోని, అనేక పాఠశాలల్లోని విద్యార్థులు, గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు. మండలంలోని ఏ ఉపాధ్యాయులు భూమయ్య బాగున్నారా అని తోటి ఉపాధ్యాయులు, బంధువులు, గ్రామంలో లేక మరెవరైనా పలకరిస్తే చాలు చిరు నవ్వులు చిందిస్తూ బాగున్నమంటూ సమాధానమివ్వడమే కాదు ఎప్పుడూ నవ్వుతూ కనిపించే ఉపాధ్యా యుడు హఠాత్ మరణాన సంఘటనపై ఆవేదనం చెందారు. తోటి ఉపాధ్యాయులు, పలు సంఘాల నాయకులు భూమయ్యకు శ్రద్ధాంజలి కట్టించి, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అంత్యక్రియలో పాల్గొన్నారు.

# అంగరంగా వైభోగంగా బోనాల సంబరాలు





ఆషాడ మాసం చివరి బోనాలతో మహిళలు



## శివసత్తుల పూనకలు, పోతురాజుల విన్యాసాలు

**సంగారెడ్డి, జులై 22 (జనం సాక్షి)**

ఆషాడ మాసం సందర్భంగా పట్టణాలలో, పల్లెల్లో గ్రామదేవతులకు మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించి మొక్కలు తీసుకుంటున్నారు. ఆషాడ మాసం ఈనెల 24 వరకు పూర్తి కానుండడంతో గ్రామాలలో గ్రామదేవతలకు బోనాలు సమర్పిస్తున్నారు. మంగళవారం బోనాలు సమర్పించడానికి చివరి రోజు కావడంతో సోమవారం పెద్ద సంఖ్యలో బోనాల సమర్పించి ముక్కులు తీసుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి ఆదర్శనగర్ కాలనీలో కాలనీ అధ్యక్షులు శంకర్ అధ్యక్షతన బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. కాలనీలోని మహిళలు స్థానికంగా ఉన్న అమ్మవారి ఆలయానికి బోనాలతో బయలుదేరి మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం ఆదర్శనగర్ కాలనీలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే రాజంపేట శివారులో ఈర్ణ భాస్కర్ ఆధ్వర్యంలో అమ్మవార్లకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దారి పొడవునా శివసత్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అలాగే సంగారెడ్డి మండలం కల్పగూర్ గ్రామంలో ఆలయ నిర్వాహకులు భవాని మాత అమ్మవారికి బోనాల సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాలకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, అధికారులు, కాలనీలోని మహిళలు సంఖ్యలో హాజరై మొక్కులు తీసుకున్నారు.









# బీఆర్ఎస్‌ను ఆదరిస్తున్న ప్రజలు

## మాజీ మున్సిపల్ చైర్మెన్ పలుస రమేష్ గౌడ్




**వనపర్తి, జూలై 21 (జనంసాక్షి):** 19 నెలల కాంగ్రెస్ పాలన పట్ల విసుగెత్తిన ప్రజలు బీఆర్ఎస్‌ను ఆదరిస్తున్నారని మాజీ మున్సిపల్ చైర్మెన్, ఆ పార్టీ పట్టణ శాఖ అద్యక్షుడు పలుస రమేశ్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సోమవారం స్థానిక 15వ మున్సిపల్ వార్డులోని మారెమ్మ కుంట, మొల్లగేరి, కమాన్,బ్రాహ్మణ వీధిలో పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ బండారు కృష్ణ ఆధ్వర్యములో బి.ఆర్.ఎస్ శ్రేణులు ఓట్లను అభ్యర్థించారు. పెద్దఎత్తున పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు మాట్లాడుతూ 20 ఏండ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న రమేష్ గౌడ్, బండారి కృష్ణ అనునిత్యం మా మద్యలో ఉండి వార్డులో మంచినీటి సరఫరా, డ్రైనేజీలు,సి.సి.రోడ్లు, విద్యుత్తు సరఫరా వంటి మౌలికవసతులు కల్పించారని, వయోవృద్ధులకు పింఛన్లు,రేషన్ కార్డులు ఇప్పించారని మళ్లీ బి.ఆర్.ఎస్ పార్టీని గెలిపిస్తామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు మోసపూర్తి వాగ్దానాలతో ముఖం చాటేశారని రాబోవు ఎన్నికలో బుద్ధిచెబుతామని అన్నారు. వార్డులో ఉన్న పురాతన మారెమ్మ దేవరగుడి పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు గట్టుయాదవ్, మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి,నాగన్న యాదవ్,ఉంగ్లం తిరుమల్, గులాం ఖాదర్ ఖాన్, స్టార్ రహీమ్, ఇమ్రాన్,నందిమల్ల రమేష్, గొర్ల బాలయ్య,మురళీ సాగర్, జానం పేట.శ్రీను, డాక్టర్.డ్యానియల్,ఏ.కె.పాషా,నందిమల్ల సుబ్బు, మునికుమార్,మంద రాము, అనపటి రాము, ఎం.డి.మహబూబ్, బాలరాజు,ఖాదర్ఫ, వార్డు నాయకులు మున్నూరు సురేందర్, ముంత మన్యం, అభిషేక్, సూర్యకుమార్, ఇంతియాజ్, రవికుమార్, భరత్ కుమార్, రాంచందర్, మహేష్, ఇలియాస్,ఖాదర్, యాదగిరి, వినయ్ కుమార్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# చేర్యాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన హుస్నాబాద్ ఏసీపీ సదానందం

**చేర్యాల జులై 21 (జనంసాక్షి) :**

వార్షిక తనిఖీల్లో భాగంగా చేర్యాల పోలీస్ స్టేషన్ ను హుస్నాబాద్ ఏసిపి సదానందం సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని, విపిఓ వ్యవస్థను మెరుగుపరిచి వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని,కేడీలు, డిసీలు, సస్పెక్ట్ లు, రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు. ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గంజాయి ఇతర మత్తు పదార్థాలు బెట్టింగ్ సైబర్ నేరాల గురించి ప్రజలకు యువతి యువకులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ నవీన్, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించాలి

## - జి.ఎం.పి.ఎస్ జిల్లా కన్వీనర్ బాలరాజు యాదవ్

**వీపనగండ్ల, జులై 21 (జనం సాక్షి)**

గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గొర్రెల మేకల పెంపక దారుల సంఘం జిల్లా కన్వీనర్ బాలరాజు యాదవ్, కో కన్వీనర్ బాలపీర్ యాదవ్ అన్నారు. వీపనగండ్ల మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో సోమవారం రోజు గొర్రెల మేకల పెంపక దారుల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏ.బాల పీర్ మాట్లాడుతూ గొర్రెల మేకలకు ప్రస్తుత వర్షాకాల సీజన్లో వస్తున్న రోగాలకు ఉచితంగా మందులు సరఫరా చేయాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు హామీలను అమలు చేయాలన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ బదులుగా రెండు లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామని చెప్పి నేటికీ అమలు చేయలేదన్నారు. గొర్రెల మేకల పెంపకం దారుల కుటుంబాలకు ఉచితంగా గొర్రెలు పంపిణీ చేయాలన్నారు. గొర్రెలు, మేకలు మేపుకోవడానికి, గొర్రెల మేకల పెంపకందారులకు ప్రభుత్వమే బంజర భూములను, కొండలను, గత జీవో ప్రకారంగా భూములు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రోగాలు పెరుగుతున్న ఆదిత్య అధునాతన ఇంజక్షన్లు, మందులు, విటమిన్స్, టానికులు, లివర్ టానికులు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపర్లు వెంకటేష్,మోహన్, బీసన్న తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**శివ్వంపేట జూలై 21 జనంసాక్షి :** శివ్వంపేట మండలం పరిధిలోని రూప్లా తండాకు చెందిన నితున్ ఊర కుక్కల దాడిలో మృతి చెందగా పార్టీ శ్రేణుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సోమవారం నితున్ తల్లిదండ్రులు జర్పుల ఓబ్యా లావణ్య దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యుల్ని ఎమ్మెల్యే పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఆ తర్వాత బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం తరపున సాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కుక్కలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని స్థానిక ఎంపీడీవో తో ఫోనులో మాట్లాడారు. ఈ సమయంలో ఆమె వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణా గౌడ్, నాయకులు జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాలోత్ రూప్లా, కిషన్, వినోద్, లక్ష్మణ్, చింత స్వామి తదితరులు ఉన్నారు.

## పేద ప్రజల సొంతింటి కళను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**చేర్యాల జులై 21 (జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్, డిసిసి అధ్యక్షులు కొమ్మూరి, ఎంపీ చామల ఆదేశాల మేరకు మర్మాముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆలేటి విష్ణు ఆధ్వర్యంలో నిరుపేద ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సోమవారం ముగ్గు పోశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ఎన్నారై ఇప్ప నిషికాంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పెద్ద ఊట్ల భూపతిరెడ్డి, మాజీ సర్పంచ్ వెల్ది గోపాల్ రెడ్డి, మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు సుందరగిరి సత్యనారాయణ, గ్రామ ప్రధాన కార్యదర్శి వగలబోయిన యాదగిరి, నూకల సత్తిరెడ్డి, బంగ్లా సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంద రాజమల్లయ్య, ఉత్కం ఆంజనేయులు, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి, చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షులు కూస భానుచందర్, మంద మదు, మాజీ వార్డు మెంబర్ ఇండ్ల చంద్రమౌళి, మీస సత్యనారాయణ, పంగ మైపాల్, కత్తుల భాస్కర్, దాకూరు శ్రీనివాస్, మాల రాజు, దొంతి రెడ్డి రామన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లోకి చేరిన రామాంజనేయులు



**కౌడిపల్లి జూలై 21 (జనంసాక్షి)**
మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన టీపిసిసి సోషల్ మీడియా కన్వీనర్ రామాంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు చెప్పి ప్రజలకు ఇచ్చిన వాగ్దానం నెరవేర్చుకోకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసినట్లు రామాంజనేయులు కొనియాడారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరిచి నడిపిం చడంలో ముందంజలో ఉందన్నారు. సునీతమ్మతో కలిసి పార్టీ బలోపేతం కోసం పనిచేసేందుకు ఎమ్మెల్యే సునీతమ్మ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది అని అన్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి నూతనంగా వచ్చిన రామాంజనేయులు, దొంతుల నాగరాజు, వెంకట్, చెమ్మని రాజు, షంబూరి రాజు, వారితో పాటు మరికొందరు కార్యకర్తలను పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి స్వాగతించారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేత**

అనంతరం కౌడిపల్లి మండలానికి చెందిన బూదెమ్మ దేవులపల్లి రూ. 43,500, పాలితే కవిత తిమ్మాపూర్ రూ. 13,500, మూడ్ సోనీ ముంద్రాయి రూ. 18000, అంకం పూజ ముట్రాజ్ పల్లి రూ. 60,000, మొత్తం రూ. 135,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సారారామ గౌడ్, మాజీ ఎంపీపీ రాజు నాయక్, జడ్పిటిసి కవిత అమర్ సింగ్, మాజీ సర్పంచులు కాంతారావు, నాయికోటి రాజు, పోల నవీన్, సందీప్, సారా ప్రతాప్ గౌడ్, రవి సాగర్, శేఖర్,మహబూబ్, ఆంజనేయులు, వెంకటరావుపేట్ గ్రామ పార్టీ అధ్యక్షులు కుద్ బోధిన్, నాయకులు వెంకటేష్ గౌడ్,పోచయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలి

**- తెలంగాణ దళిత పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడు సుండు పరశురాములు**

**నంగునూరు, జులై 21 (జనం సాక్షి)**



ప్రభుత్వం ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని దళిత పరిరక్షణ సమితి అధ్యక్షుడు సుండు పరశురాములు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమా కుల గ్రామ ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించినట్లే కనిపించినా, పూర్తిస్థా యిలో నీరు అందాలంటే మరికొన్ని అడుగులు పడాల్సి ఉంది. తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండ టంతో గ్రామస్తులు పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం, ఎస్సీ కాలనీకి ప్రత్యేకంగా బోరును మంజూరు చేసింది.ప్రభుత్వ ఆదేశాల మేరకు బోరు తవ్వకం పూర్తయింది. కేవలం బోరు వేయడం వల్ల కాలనీ మొత్తానికి నీరు అందే పరిస్థితి లేదు.బోరు నుంచి నీటిని పంపిణీ చేయడానికి అవసరమైన మోటారు, పైప్‌లైన్ ఏర్పాటు చేసి, నల్ల కలెక్షన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఈ విషయం పై కాలనీ ప్రజలు గతంలో నే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎవరు స్పందించక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అయితే మిషన్ భగీరథ ద్వారా అందే నీళ్లు, అందని రోజు ఈ బోరు ఎంతోగాను ఉపయోగ పడుతుందని స్థానిక కాలనీ ప్రజలు వాపోతున్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి, విరాళం అందజేసిన ఎండి రఫీ

**అమరచింత జూలై 21 (జనం సాక్షి)**
మండలం లోని సింగంపేట గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం కోసం మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు, పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ, మత్స్యశాఖ, క్రీడాలు, యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి, టిపిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ ఆదేశాని అనుసారంగా సింగం పేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఎండి రఫిక్ రూ. 20,000 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సింగంపేట అంబేద్కర్ గ్రామ కమిటీ మెంబర్లకు విరాళం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోసింగంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షులు నరసింహులు గౌడ్ అన్నమయ్య వెంకటేష్ ,రంగన్న రఫీ బాలయ్య , శ్రీనివాసులు మోహన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను ఎదుర్కొనే విధంగా పక్కా ప్రణాళికలు

జిల్లా కలెక్టర్లు ప్రణాళిక లు రూపొందించుకోవాలి సూచించారు. భారీ వర్షాల వల్ల ఏ ప్రమాదం కలగకుండా చూడాలని, వర్షాల వల్ల ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. పిడుగు పాటుకి మానవ ,జంతు ప్రాణ నష్టం జరగకుడ చూడాలని,ఒకవేళ ఏమైనా ప్రాణహాని జరిగితే వెంటనే నష్ట పరిహారం ఆందెల చర్యలు చేపట్టాలన్నారు. మండల,గ్రామ స్థాయి అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.రైతుల కంటే ఏది ముఖ్యం కాదని,వారికి ఇబ్బంది కలగకుండా యూరియా స్టాక్ వివరాలను ఎరువుల షాపుల దగ్గర బోర్డుపై వివరాలు డిస్ప్లే చేయాలని సూచించారు. యూరియా స్టాక్ వివరాలు ఆన్ లైన్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,అవసరమైనంత యూరియా స్టాక్ ఉందని తెలిపారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, వైరల్ ఫీవర్ రాకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. దోమల వ్యాప్తి చెందకుండ శానిటేషన్ చర్యలు వెంట వెంటనే చేపట్టాలన్నారు. డాక్టర్‌లు విధిగా 24 గంటలు అందుబాటులో ఉండాలని, క్షేత్ర స్థాయిలో కలెక్టర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సూచించారు.ఈనెల 25 నుండి వచ్చేనెల 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాలలో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులను రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలలో భాగస్వాములు చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తోపాటు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లోన్ ఇస్తామని డబ్బులు కాజేసిన సైబర్ నేరగాళ్ళు

**రాజోలి, జులై 21 (జనంసాక్షి) :**
సైబర్ మోసాలపై పలుమార్లు పోలీసు శాఖ, ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని చెప్పిన ఏదో ఒక చోట ప్రజలు మోసపోతూనే ఉంటారు. తాజాగా రాజోలిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఓ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. రాజోలి మండల కేంద్రానికి చెందిన రేపల్లె భాస్కర్ అనే యువకుడు మెకానిక్ షాప్ పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. సైబర్ నేరస్తుడు గత వారం క్రిందట బాధితుడుకు ఫోన్ చేసి మీ పేరు మీద రుద్ర లోన్ రూ. 2 లక్షలు మంజూరైందని, మొదట రూ. 3,500 రూపాయలు చెల్లించాలని కోరగా భాదితుడు వెంటనే ఫోన్ పే ద్వారా చెల్లించాడు. నగదు పంపించిన భాదితుడు రూ. 2 లక్షల నగదు జమకాలేదని సైబర్ నేరస్తున్ని ప్రశ్నించడంతో.. సర్వర్ ప్రాబ్లం ఉన్నందున మరోసారి రూ. 12,650 నగదు చెల్లించాలని నేరస్తుడు చెప్పడంతో భాదితుడు రెండోసారి కూడా చెల్లించాడు. మరుసటిరోజున రూ. 20 వేలు చెల్లిస్తే రూ. 2 లక్షల 30వేలు సెకన్లో నీ ఖాతాలో జమ అవుతాయంటూ డిమాండ్ చేయడంతో, తాను మోసపోయానని తెలుసుకున్న భాదితుడు ఈ నెల 15న రాజోలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. భాదితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోకారి తెలిపారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి**

ఎవరికి చెప్పకుండా మోసపోవడం, మోసపోయిన తరువాత కూడా ఎవరికి చెప్పుకోలేని వారిలో వంద శాతం అత్యాశకుపోవడంతోనే మోసపోతున్నారు. పక్కింట్లో ఉండే వారికి చెబితే వాళ్లు కూడా మనను అనుసరించే అవకాశాలున్నాయని, నాకే డబ్బు కావాలనే భావనతో కొందరు ఉంటూ తమ ఖాతాలను తామే ఖాళీ చేసుకునే పరిస్థితి తెచ్చుకుంటున్నారు. ఇంటర్‌నెట్‌లో డబ్బు ప్రస్తావన వచ్చిందంటే అది మోసమనే గుర్తించుకోవాలని, అత్యాశకుపోయి మునిగిపోవద్దు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే 24 గంటల్లోపు 1930 నంబర్‌కి ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేస్తాం. అంతే కాకుండా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ https://cybercrime.gov.in లో సైతం ఫిర్యాదు చేయవచ్చు. సైబర్ మోసాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజోలి ఎస్ఐ, కె.గోకారి తెలిపారు.

## అదృశ్యం కేసు నమోదు

**రాజాపూర్, జులై21(జనంసాక్షి) :**



బాలానగర్ మండలం చిన్నరేవల్లి గ్రామానికి చెందిన దాసరిగాని జ్యోతి తన భర్త మల్లేష్ ఈనెల 9వ తేది బుధవారం రోజు ఇంట్లో చెప్పకుండా వెళ్ళినాడని, గతంలో కూడ ఇలాగే చెప్పకుండా హైదారాబాద్ పనికి వెళ్ళినాడని, ఇప్పుడుకూడా వెళ్ళిఉండవచ్చు అనుకొని, నేను తెలిసిన వారిని అడుగగా ఎక్కడికి రాలేదని చెబుతున్నారు. అందుకని నా భర్త ఆచూకి తెలుసుకొని నాకు అపచపజెప్పాలని రాజాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై శివానందం గౌడ్ తెలిపారు.

# ఘనంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



**గద్వాల నడిగడ్డ,జులై 21 (జనం సాక్షి)**

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పుట్టినరోజు సందర్భంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ఆదేశానుసారం గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్ లో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట్ శంకర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కటింగ్ చేసి ఖార్గేకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండ మండలంలో**




**వెల్దండ జూలై 21 (జనంసాక్షి) :**

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం దిశా కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే ఇలాంటి జన్మదిన వేడుకలు భవిష్యత్తులో మరెన్నో జరుపుకొని పార్టీకి, ప్రజలకు మరెన్నో సేవలు అందించాలని వారు కోరుకున్నారు. నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్టా వెంకటయ్య గౌడ్ పర్వత రెడ్డి తిరుపతి రెడ్డి ఎండి రషీద్ కొయ్యల పుల్లయ్య శ్రీను ముదిరాజ్ భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు**


**మక్తల్, జూలై 21 (జనంసాక్షి)**

మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్ ఆధ్వర్యంలో అఖిలభారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మక్తల్ నియోజకవర్గానికి అతి దగ్గరలో కూతవేటు దూరంలో ఉన్న కర్ణాటకలోని యాదగిరి జిల్లా గుర్మిట్కల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా మల్లికార్జున్ ఖర్గే విజయం సాధించారని, మరోసారి చిత్తాపూర్ అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారని, రెండు పర్యాయాలు గుల్బర్గా నియోజకవర్గం నుంచి లోక్ సభ సభ్యుడిగా, ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారని కాంగ్రెస్ నేతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక శాఖ, డెయిరీ, క్రీడలు, యువజన సర్వీసులు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరికి మల్లికార్జున ఖర్గే గాడ్ ఫాదర్ లాంటివారని, రాజకీయంగా వాకిటి శ్రీహరి ఎదుగుదలకు మల్లికార్జున ఖర్గే పూర్తి స్థాయిలో అండదండలు అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే రాబోవు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మండల అధ్యక్షుడు రాజప్ప గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కట్ట సురేష్ కుమార్ గుప్తా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి .గణేష్ కుమార్, ఏ. రవికుమార్, గొల్లపల్లి నారాయణ, కోళ్ల వెంకటేష్, గాయత్రి అనిల్, సాయి ఫైనాన్స్ శీను, బోయ వెంకటేష్, కె.నాగేందర్, వాకిటి




శ్యాము, ఫయాజ్, ఓబులేష్, జి.రవికుమార్, కల్లూరి గోవర్ధన్, పంచలింగాల నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా మల్లికార్జున్ ఖర్గే పుట్టినరోజు**



**మానవపాడు, జూలై 21 (జనం సాక్షి)**

మానవ పాడు మండల కేంద్రంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుదీర్ఘ రాజకీయ అనుభవ శాలి రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే పుట్టినరోజు సందర్భంగా సోమవారం మానవపాడులోని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాశపోగు శేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో డాక్టర్ల మద్దతుతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు పండ్ల పంపిణీ చేయడం జరిగినదని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాశపోగు శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఆముదాలపాడు గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు నాగరాజు, బోరవెల్లి మద్దిలేటి, చెన్నిపాడు జయన్న, మానవపాడు శ్రీనివాసులు, సుంకన్న, నరసింహా, లక్ష్మన్న, హాస్పిటల్స్ స్టాఫ్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో**

**అమరచింత, జులై 21 (జనం సాక్షి)**

మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఏఐసీసీ,రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు మల్లిఖార్జున ఖర్గే పుట్టినరోజు సందర్భంగా సోమవారం అమరచింత కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, మాజీ ఎంపీటీసీలు మహం కాళి విష్ణు, తిరుమలేష్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పోషిరిగారి విష్ణు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రకాశం, యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు శ్యామ్, ఎస్టీ సెల్ మండల అ్యక్షుడు హన్మంతు నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ తౌఫీక్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు హరీష్ నాయక్, ఐఎన్ టియుసి మండల అధ్యక్షుడు ప్రభుదాస్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌లు పి,విష్ణు ,శ్యామ్,రవికాంత్ ,మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి ,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా చండూరి శ్రీనయ్య

**చారకొండ, జూలై 21 (జనం సాక్షి) :**



మండల కేంద్రంలో సోమవారం తెలుగుదేశం పార్టీ కమిటీ పరిశీలకులుగా జిల్లా కమిటీ సభ్యులు ఎం. తిమ్మయ్య, ఆర్. కాశన్న సమీక్షంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. చారకొండ మండల తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షునిగా చండూరి శ్రీనయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏల. శ్రీనయ్య, కార్యనిర్వాద కార్యదర్శిగా జె.శ్రీని వాసులు, అనిశెట్టి నాగార్జున, నారోజు వెంకటయ్య, బొల్లంపల్లి అలివేలు, చండూరి అలివేలు, మోర ఆంజనేయులు, బండారి నిరంజన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చండూరి శ్రీనివాసులు మాట్లాడుతూ చారకొండ మండలంలో టిడిపి పార్టీని బలోపితం చేయడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

# జూరాల వద్ద విషాదం..

**- కొంపముంచిన సెల్ ఫోన్ డ్రైవింగ్ ?**

**- మృదేహం కనపడితే ధరూర్ పోలీసులకు సమాచారం ఇవ్వండి**

**మానవపాడు, జులై 21 (జనం సాక్షి)**



జోగులాంబ గద్వాల జిల్లా, ధరూర్ మండలంలోని జూరాల డ్యామ్ వద్ద.. ఆదివారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో తమపై కారు దూసుకురావడంతో ఒక యువకుడు ప్రాణభయంతో డ్యామ్లోకి దూకి గల్లంతయ్యాడు. మరో యువకుడు తీవ్రంగా గాయపడగా, ఇద్దరు యువకులు మాత్రం ప్రమాదం నుంచి తప్పించుకోగలిగారు. వివరాల్లోకి వెళితే, మానవపాడు మండలం బూడిదపాడు గ్రామానికి చెందిన మహేష్ (21), జానకిరాములు, ఇంకా ఇద్దరు స్నేహితులు కలిసి జూరాల డ్యామ్ సందర్శనకు వచ్చారు. రాత్రి సుమారు 7:30 గంటల సమయంలో వారు డ్యామ్ బ్రిడ్జిపై నుంచి గద్వాల వైపు వెళ్తుండగా, కర్ణాటకకు చెందిన ఓ వ్యక్తి డ్రైవింగ్ చేస్తున్న కారు అజాగ్రత్తగా, సెల్ఫోన్ చూస్తూ మోటారు సైకిళ్లను ఢీకొట్టేందుకు దూసుకొచ్చింది. ప్రమాదం నుంచి తప్పించుకునే ప్రయత్నంలో మహేష్ డ్యామ్లో పడిపోయి గల్లంతయ్యాడు. జానకిరాములు తీవ్రంగా గాయపడ్డాడు. మిగతా ఇద్దరు యువకులు దూరంగా ఉండడంతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. గాయపడిన యువకుడిని హుటాహుటిన హైదరాబాద్కు తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ సందర్భంగా ధరూర్ పోలీస్ వారు, ఫైర్, డిజాస్టర్ మేనేజ్మెంట్ వారు ప్రయత్నం చేసి వెతికిన బాడీ ఆచూకీ తెలియలేదని.. కావున కృష్ణానది తీరంలో ఎక్కడైనా పై ఫోటో లేని వ్యక్తి మృతి దేహం కనిపిస్తే ధరూర్ పోలీస్ స్టేషన్ వారికి కింద తెలిపిన ఫోన్ నెంబర్ 8712670293కి సమాచారం ఇవ్వగలరని ఎస్ఐ కే శ్రీహరి తెలిపారు.

## యూరియా కొరత రాకుండా చర్యలు

**- అరిగె రమేష్, డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు**

**కొల్చారం, జూలై 21 (జనం సాక్షి):**



రంగంపేట సహకార సంఘం ద్వారా రైతులకు యూరియా కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సోమవారం సంఘం అధ్యక్షులు, డిసిఎంఎస్ ఉపాధ్యక్షులు అరిగె రమేష్ అధ్యక్షతన జరిగిన సహకార సంఘం పాలకవర్గ సమావేశంలో సభ్యులు తీర్మానించారు. సహకార సంఘం పరిధి గ్రామాల రైతులతో పాటు రంగంపేట చుట్టుపక్కల గ్రామాల రైతులకు యూరియా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. యూరియా కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నడంతో పాటు సంఘం పరిధి గ్రామాలకు చెందిన రైతులకు రుణాలు అందించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు మోత్కు మల్లేశం, డైరెక్టర్లు దుర్గస్, జనార్ధన్ గౌడ్, జీవన్, ఎలుక గంగులు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు నేస్తం కార్యక్రమం : వ్యవసాయ అధికారి

**వీపనగండ్ల, జులై 21 (జనం సాక్షి)**



వీపనగండ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో వివిధ గ్రామాలలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ అన్నారు. వారు మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని రైతు వేదిక, బొల్లారం గోపాల్దిన్నె గ్రామాలలోని రైతు వేదిక దగ్గర రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించవచ్చు అని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ రంగం, అనుబంధ రంగాల గురించి పలు సలహాలు సూచనలు ఇస్తారని అన్నారు. రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## కేజీబీవీలో 22న స్పాట్ అడ్మిషన్లు

**సిర్గాపూర్ జులై 21 (జనం సాక్షి)**

సిర్గపూర్ మండలంలోని కేజీబీవీ లో ఈనెల 22 న ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో స్పాట్ అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని కేజీబీవీ ప్రత్యేక అధికారి సంతోషి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపు లో 20 సీట్లు ఖాళీ ఉన్నాయని, వీటి భర్తీ కోసం 22న స్పాట్ అడ్మిషన్ నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు సంతోషి సూచించారు.

## రాయికోడు డిప్యూటీ తాసిల్దారుగా నరేష్

**రాయికోడు, జులై 21 (జనం సాక్షి) :** రాయికోడ్ మండల డిప్యూటీ తాసిల్దార్‌గా నరేష్‌ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతవరకు రాయికోడు డిప్యూటీ తాసిల్దార్‌గా పనిచేసిన విజయ్ కుమార్‌ను సంగారెడ్డి డిప్యూటీ తాసిల్దార్‌గా బదిలీ చేశారు. సంగారెడ్డి డిప్యూటీ తాసిల్దార్‌గా పనిచేస్తున్న పి నరేష్‌ను రాయికోడ్‌కు బదిలీ చేశారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో 75 వన మహోత్సవం

**అచ్చంపేట జూలై 21 (జనం సాక్షి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో 75 వన మహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా అచ్చంపేటలో పర్యాటక శాఖ, టూరిజం శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణ రావు, అచ్చంపేట శాసనసభ్యుడు డా. చిక్కుడు వంశీ కృష్ణ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి , ఫ్లాయింగ్ స్క్వాడ్ రాంమోహన్, అచంపేట చంద్ర శేఖర్, రేంజ్ అధికారులు సుబ్బుర్, ఈశ్వర్, మాక్దుమ్, సెక్షన్ అధికారులు అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



# 'స్థానిక' ఎన్నికలలో బీఆర్ఎస్ వైపు ప్రజలు

## - కాంగ్రెస్ బురిడీ మాటలు ప్రజలు ఇక నమ్మరు - డా.రసమయి బాలకిషన్

**బెజ్జంకి, జూలై 21 (జనం సాక్షి):**



మండల కేంద్రంలో సోమవారం సత్యార్జున ఫంక్షన్ హాల్ లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మానకొండూరు శాసనసభ్యులు డా.రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. అనంతరం రసమయి బాలకిషన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం 420 హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చింది అని,అధికారం చేపట్టాక ప్రజల సమస్యలు బాగోగులు పట్టించుకోవడం లేదు అని అన్నారు. రైతులకు కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ నీటిని విడుదల చేయడం లేదని అన్నారు. రైతు భరోసా ద్వారా రైతులకు 15 వేల పెట్టుబడి సాయం ఇంతవరకు ఏ ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా తులం బంగారం ఇస్తామని అబద్ధపు హామీలు ఇచ్చారు అని అన్నారు. మహిళలకు 2500 రూపాయల పారితోషికం ఇస్తామని ఇవ్వడం లేదు అని,వృద్ధులకు 4000రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ ఇస్తామని ఇవ్వడం లేదు అధికారం కోసం హామీలు, అధికారం వచ్చాక పైసలు లేవని మాట మార్చుకున్నారని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి రానున్న స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ప్రజలలో టిఆర్ఎస్ పార్టీకి ఆదరణ తగ్గలేదని, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలకు మోసపోయామని గుర్తించారని స్థానిక సంస్థల్లో టిఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాల్లో గెలుస్తుందని కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,మాజీ ఎంపీపీ లింగాల నిర్మలలక్ష్మణ్,నాయకులు కనగండ్ల తిరుపతి, చింతకింది శ్రీనివాస్ గుప్తా, బోయినపల్లి శ్రీనివాస్ రావు,మాజీ సర్పంచ్లు చింతలపల్లి సంజీవ రెడ్డి,జెల్ల అయిలయ్య యాదవ్, అన్నాడి సత్యనారాయణ రెడ్డి, కనగండ్ల రాజేశం, ఎంపీటీసీలు దుంబాల రాజా మహేందర్ రెడ్డి,కోమీరే మల్లేశం,నాయకులు ముక్కిస తిరుపతి రెడ్డి,హన్మండ్ల లక్ష్మారెడ్డి,చెలుకల తిరుపతి రెడ్డి,ముక్కిస రాజిరెడ్డి,సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు,పట్టణ అధ్యక్షులు వంగల నరేష్,నాయకులు బిగుళ్ళ దుర్గ సుదర్శన్, బిగుళ్ళ మోహన్,కొరివి తిరుపతి,బండిపెల్లి సతీష్,కనగండ్ల శంకర్ కార్యకర్తలు,మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహోన్నత నేత అచ్యుతానందన్

**- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు**

**సంగారెడ్డి, జులై 21 (జనం సాక్షి)**




కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అచ్యుతానందన్ నిబద్ధత క్రమశిక్షణ కలిగిన మహోన్నత నేత అని ఆయన మృతి కార్మికులకు తీరని లోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం మృతి చెందాడని తెలిపారు. ఈ సందర్భంగా చుక్కారాములు మాట్లాడుతూ అచ్యుతానందన్ కేరళ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా గొప్ప సేవలందించారన్నారు. క్రమశిక్షణ కల్గిన ఆదర్శవంతమైన కమ్యూనిస్ట్ నేత అన్నారు. ఆయన ఆశయ సాధనలో మనమంతా ముందుకు సాగాలని ఆకాక్షించారు. ఆయన నిబద్ధత, క్రమశిక్షణ కల్గిన జీవితాన్ని మనమంతా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మతోన్మాద శక్తులను ఓడించి వామపక్ష ప్రజాస్వామ్య, లౌకిక శక్తులను ముందుకు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, రాజయ్య, మాణిక్, సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ మహిపాల్, యాదగిరి విద్యాసాగర్, నాగేశ్వర్ రావు, కృష్ణ, నాయకులు పాండురంగారెడ్డి, అశోక్, రమేష్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా హెూమం

**- వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో వసతిగృహాలను ప్రారంభించిన రాజ్ కుమార్ రెడ్డి**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**



నారాయణపేట జిల్లాలోని దామరగిద్ద మండలం క్యాతనపల్లి గ్రామంలోని శ్రీ వీరభద్రేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నిర్మిం చిన వసతిగృహాలను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి సోమవారం ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు దేవాలయ నిర్వాహకులు, పురోహితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. లోక కల్యాణార్థం దేవాలయ ఆవరణలో హెూమాన్ని చేపట్టారు. దాతల సహకారంతో నిర్మించిన వసతిగృహాలను దేవాలయ నిర్వాహకులు, దాతలతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. రాజ్ కుమార్ రెడ్డిని దేవాలయ నిర్వాహకులు, దాతలు శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు నారాయణ, ఉపాధ్యక్షులు బసంత్ రాజ్ పటేల్, కోడ్లీ శరణప్ప, బసిరెడ్డి, మోహన్ రెడ్డి, గంగాధర్, పురోహితులు శివకుమార్, శరణయ్య, గణేష్, చెన్ను, ఫౌండేషన్ సభ్యులు మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, చల్లా వెంకటేష్, నర్సింహ నాయుడు, ఎం.సంతోష్, నందుకుమార్, వై.సంతోష్, నర్సింహ, శ్రీనివాస్, అశోక్, మన్నె గోపాల్, ప్రవీణ్, విజయ్, రాజు, దాతలు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 23న కేతకి ఆలయంలో విశేష పూజలు

**సంగారెడ్డి, జులై 21 (జనం సాక్షి)**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో కేతకి సంగమేశ్వర ఆలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఈనెల 23 బుధవారం ఉదయం 10 గంటలకు విశేష పూజలు ఆలయ ప్రధాన పూజారులు నాగరాజు స్వామి, శివ స్వాములు తెలిపారు. తెల్లవారుజాము నుంచి స్వామివారికి అభిషేకం, అన్నాభిషేకం, ఫలాభిషేకం, రుద్రాభిషేకం, విశేషాలంకరణ, అన్న ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 7 గంటలకు బస్మాభిషేకం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఆలయానికి హాజరైన భక్తులకు తహసిల్దార్ కుటుంబం బశెట్టి భానుప్రియ, సతీష్ కుమార్ విద్యానగర్ కాలనీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయంలో సేవ చేసే భక్తులు ఉదయం 8 గంటల వరకు ఆలయ ప్రాంగణానికి చేరుకోవాలని కోరారు. కేతకి సంగమేశ్వరాలయంలో నిర్వహించనున్న విశేష పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వారి కోరారు.

